

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,31 జనవరి 2026


8 పేజీలు


## 1,2 తేదీలలో ఏలూరులో జరిగే

# జాతరకు తుది అంకం








- ఆదివారం మహా కుంభ సమర్పణ
- సోమవారం కొర్ల బండితో ఊరేగింపు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నగరంలో గంగానమ్మ జాతర సంబరాలు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటికే తూర్పు వీధి సహా మరో నాలుగు చోట్ల గంగానమ్మ జాతరను ఈనెల 25,26 తేదీల్లో పూర్తి చేశారు చివరి అంకముగా పడమర వీధి,తంగెళ్ళమూడి గంగానమ్మ జాతరను ఘనంగా ముగించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.శనివారం కొర్ల బండిని ఊరేగిస్తారు. ఇప్పటికే పడమర వీధి కిక్కిరిసి కనిపిస్తుంది. మేడలలో కొలువైనఆదిమహాలక్ష్మమ్మ,గంగానమ్మా,వినుకొండ అంకమ్మ, పోతురాజుబాబుదర్శించుకునేందుకు ప్రతిరోజు వందలాది మంది తరలి వస్తూనే ఉన్నారు.

**రూట్‌మ్యాప్‌సిద్ధం** –పడమర వీధి గంగానమ్మ అమ్మవారు నీ సోమవారం సాగనంపు తారు. ఆదివారం అమ్మవారికి మహా కుంభ స్వామి చేస్తారు సమర్పణ చేస్తారు సోమవారం జరిగే మహా ప్రదర్శన సందర్భంగా రూట్ మ్యాప్ ను ఇప్పటికే ఖరారు చేశారు. పడమర వీధి నుంచి కొర్ల బండిలో అమ్మవారు పైనమవుతారు. కుండీ సెంటర్, గడియార స్తంభం,మెయిన్ బజార్, వైభవం జ్యువెలరీ బిర్లా భవన్

- తరువాయి 2లో..

## మాజీ సిఎం జగన్ దృష్టికి

## పొగాకు రైతుల సమస్యలు

- కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌తో ఎంపిలు చర్చించాలని ఆదేశం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.జగన్ మోహన రెడ్డిని జంగారెడ్డిగూడెం పొగాకు బోర్డు వేలం కేంద్రం నెంబరు 32 రైతు సంఘం అధ్యక్షులు సత్రం వెంకట్రావుమచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జిజెట్టి గురునాధ రావు ఆధ్వర్యంలో చింతలపూడి అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి విజయరాజుతో కలిసారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల పొగాకు ఉత్పత్తులపై భారీగా పెంచిన పన్నుల గురించి వినతిపత్రం సమర్పించారు.పొగాకు ఉత్పత్తులపై 18 నుండి 40 శాతం పన్ను

- తరువాయి 2లో..

## పడమర వీధి శ్రీ గంగానమ్మ తల్లి

## జాతరకు భారీ బందోబస్తు

- 800 మంది పోలీసులు – డ్రోన్,సిసి కెమెరాలతో నిఘా
- ఏర్పాట్లు పరిశీలించిన ఐజి అశోక్ కుమార్,ఎస్పి ప్రతాప్ శివ కిషోర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పడమర వీధి శ్రీ గంగానమ్మ తల్లి జాతరఈ నెల 1,2 తేదీలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదుఅని ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు పడమర

- తరువాయి 2లో..

## కరుడుగట్టిన దొంగ అరెస్టు :

## 16 కాసుల బంగారం స్వాధీనం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది సెప్టెంబర్ 19వ తేదీన జలగం శివ శేషు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గృహ దొంగతనం కేసులో పాత నేరస్తుడైన కంచర్ల మోహన్‌రావుని అరెస్టు చేశామని,అతని వద్ద నుండి 16 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఏలూరులో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. స్థానికంగా వెలమల పేటకు చెందిన జలగం శివ శేషు

- తరువాయి 2లో..



# హార్టికల్చర్, కోకో హబ్‌గా రాష్ట్రం

- కోకో పంటకు ఆయిల్ పామ్ రీతిలో గిట్టుబాటు ధరకు కొత్త చట్టం
- త్వరలో విజయవాడలో అంతర్జాతీయ హార్టికల్చర్ కాంక్లేవ్
- ఏలూరులో రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు







**ఏలూరు,ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో :** రాష్ట్రాన్ని హార్టికల్చర్, కోకో హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్ ఫంక్షన్ హాలులో శుక్రవారం రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సును మంత్రి జ్యోతినివెలిగించి ప్రారంభించారు.ఈసందర్భంగామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రము దేశంలోనే ప్రధమ స్థానంలో ఉందన్నారు.కోకో పంటను మరింత విస్తీర్ణంలో పెంచేలా రైతులను ప్రోత్సహిం చేందుకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకోఉత్పత్తి,సాగులో తీసుకోవలసిన మెళకువలు,మార్కెటింగ్ సౌకర్యాలు, తదితరఅంశాలపై అధికారులు, ఉద్యానవనశాస్త్రవేత్తలతో కోకోఅభ్యుదయ రైతులకుఅవగాహన కలిగించడమే రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ ప్రధాన

- తరువాయి 2లో..




# పడమర వీధి శ్రీ గంగానమ్మ తల్లి జాతరకు భారీ బందోబస్తు

మొదటిపేజి తరువాయి

గంగానమ్మ దేవాలయములో ఏర్పాటు చేసిన సదుపాయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు ఆలయ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. పడమర వీధిలోని ప్రసిద్ధ శ్రీ గంగమ్మ తల్లి జాతర 1,2 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో భక్తుల అధిక సంఖ్యలో హాజరు అవుతారని,భక్తుల రక్షణ ,సౌకర్యార్థం ఏర్పాట్లులను ఐజి,జిల్లా ఎస్పీతో కలిసి పర్యటించారు.ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆయన, బందోబస్తు ,ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జాతర ముగింపు రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎక్కడా తోపు లాటలు జరగకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు, జాతర నిర్వహించే ప్రాంతాలలో క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు,మహిళలు,చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అమ్మవారి ఊరే గింపు సమయం లో నగరంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంత రాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ విభాగం అధికారులను ఆదేశించారు. జాతర కమిటీ సభ్యులు, రెవెన్యూ, మున్సిపల్ ,వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో పోలీస్ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని కోరారు.

ముఖ్యంగా భక్తుల కోసం అత్య వసర వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయం జాతర కమిటీ సభ్యులు కల్పించాలన్నారు.జాతర ముసుగులో మద్యం సేవించి అల్లర్లకు పాల్పడే టటువంటి వారిని ముందుగానే గ్రహించి తగిన చర్యలు తీసు కోవాలని ,మఫ్టీలో పోలీసులను రంగంలోకి దించాలని, డ్రోన్ కెమెరాలు,సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారు లకు స్పష్టం చేశారు.ప్రజలకు ,కమిటీ సభ్యులకు విజ్ఞప్తిజాతరకమిటీ సభ్యులు,భక్తులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఐజి కోరారు.

– వాహనదారులకు విజ్ఞప్తి –1వ తేదీ ఆదివారం ఉదయం 5గంటల నుండి 2వ తేది సోమవారం అర్ధ రాత్రి వరకు ఏలూరు పడమర వీధి గంగానమ్మ వారి జాతర సందర్భంగా ఏలూరు టౌన్ లోకి భారీ వాహనాలకు అనుమతి లేదు.విజయవాడ నుండి కైకలూరు వైపు వెళ్ళు వాహనాలు హనుమాన్ జంక్షన్ – గుడివాడ ముదినేపల్లి – మండవల్లి మీదుగా వెళ్ళవలెను.ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైపు నుండి కైకలూరు వైపు వెళ్ళు వాహనాలు,ఏలూరు – ఆశ్రం ఆసుపత్రి– ఏలూరు రైల్వే స్టేషన్ (3 బుకింగ్) – కొమడవోలు బ్రిడ్జ్– కొమడవోలు – చాటపర్రు జాలిపూడి – కాట్లంపూడి– శ్రీపర్రు మీదుగా వెళ్ళవలెను.కైకలూరు వైపు నుండి విజయవాడ వెళ్ళు వాహనాలు న్లోకుమూడి నారాయణపురం అకివీడు ఉండి గణపవరం చేబ్రోలు గుండుగొలను ఏలూరు ఆశ్రం హైవే మీదగా వెళ్ళవలెను.ద్విచక్ర వాహనాల దారి మళ్లింపు (ఏలూరు టౌన్)మాదేపల్లి ఇండియన్ ఆయిల్ బంకు – ఫిల్ హౌస్ పేట సెంటర్–బనానా బార్ సెంటర్ సత్య నారాయణ థియేటర్ పాండురంగా థియేటర్ సెంటర్ అజంతా సెంటర్ ఓల్డ్ బస్ స్టాండ్ ఓల్డ్ బ్రిడ్జి మీదగా వెళ్ళవలెను.

పార్కింగ్ ప్రదేశాలు..

వంగాయిగుడెం అంబేద్కర్ విగ్రహం వెనుక ఖాళీ ప్రదేశము.పంపుల చెరువు రోడ్.జూనియర్ కాలేజీ కోట దిబ్బ.మాదేపల్లి ప్రేమాలయం వద్ద కె.కె. రాజు లేబౌట్. ఐజి,ఎస్పీ తో పాటు ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ ,ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ,ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్ఐసుధాకర్,పోలీస్ పాల్గొన్నారు.

# 1,2 తేదీలలో ఏలూరులో జరిగే జాతరకు తుది అంకం

మొదటిపేజి తరువాయి

కూరగాయల మార్కెట్, వైఎం హెచ్ ఏ హాలు,రామకోటి గ్రౌండ్, అంబికా సెంటర్, గాంధీ మైదానం మీదుగా జూట్ మిల్ సెంటర్కు జాతరఊరేగింపు కొనసాగుతుంది. అక్కడ నుంచి వసంత మహల్, కర్రల వంతెన,పాత బస్టాండ్, అల్లూరి సీతారామరాజు స్టేడియం, నిమ్మకాయలు మార్కెట్ మీదుగా ఆశ్రం హాస్పిటల్ వైపు యాత్ర కొనసాగి ఆ మార్గంలోని సోమవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ముగియబోతుంది.

**– చుట్టాలు వచ్చేసారు –**

అత్యంత ప్రతిష్టాత్మకంగా గంగానమ్మ జాతర పడమర వీధితో ముగియనుంది.

ఈ జాతరకు బంధుమిత్రులను స్థానికులు పెద్ద ఎత్తున ఆహ్వానించారు.తూర్పు వీధి జాతర విస్తీర్ణం కంటే పడమర వీధి జాతర విస్తీర్ణం చాలా ఎక్కువ. ఈ కారణంగా ఈ జాతరకు రెండు లక్షల మందికి పైగానే పాల్గొంటారని ఒక అంచనా.దీనికి తగ్గట్టుగానే జాతర యాత్ర సాగే మార్గంలో పెద్ద ఎత్తున బందోబస్తు చేశారు ఇప్పటికీ వేలాదిమంది బంధువులు స్థానికులు చేరుకోవటం ఆరంభమైంది. ఆదివారం తెల్లవారుజామున అమ్మవారికి సద్దులు సమర్పించటానికి అత్యధికులు ఇష్టపడతారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గంగానమ్మ కొలువైన మేడలు వద్ద సద్దులు సమర్పణ, చీర, సారె సమర్పణకు వీలుగా పెద్ద ఎత్తున క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. సాధారణ దర్శనం తీసివేసి ప్రత్యేక దర్శనం పేరిట 20 రూపాయల నుంచి వంద రూపాయలు వరకు రేట్లు పెట్టారు.

జాతరలో ఈ రకమైన టికెట్లను ధరలను పెంచడం భక్తులు ఇప్పటికే తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇంకోవైపు నాటుకోడి,మేక గొర్రె వంటి వాటిని గంగానమ్మకు సమర్పించాల్సి ఉన్నందున వీటికి కూడా ప్రత్యేక రేట్లు పెట్టారు. దీనికి తోడు మార్కెట్లో నాటుకోడి గొర్రె మేక ధరలు భారీగా పెంచేశారు ఎంతకైనా అమ్ముడుపోతాయని ధీమాతో అమ్మకందార్లు ఉండగా కొనుగోలుదారులు మాత్రం అమ్మో...అంటూ వాపోతున్నారు. ఇక పాలు పాలు అమ్మకాలు కూడా శని, ఆది,సోమవారంలలో రెట్టింపు కానున్నాయి.

# హార్టికల్చర్, కోకో హబ్‌గా రాష్ట్రం

మొదటిపేజి తరువాయి

ఉద్దేశ్యమన్నారు. రైతుల ప్రతీ సమస్యను ముందుగానే తెలుసుకుని వాటి పరిష్కార దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర జీఎస్డిపి లో వ్యవసాయం 50 వేల కోట్ల రూపాయలు ఉంటె ఉద్యానవన శాఖ 1.68 లక్షల కోట్లు ఉందన్నారు. విజయవాడలో అంతర్జాతీయ స్థాయిలో హార్టికల్చర్ కాంక్లేవ్ సదస్సును త్వరలో పెద్దఎత్తున నిర్వహించి ఉద్యానవన పంటలఅభివృద్ధికిచర్యలు తీసుకుంటామన్నారు.మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి గత ప్రభుత్వంరూ.7500కోట్లు కేటాయించినప్పటికీ, 5 సంవత్సరాల లో కేవలం 1300 కోట్లు రూపాయలు మాత్రమే రైతులకు అందించిందన్నారు. తమ ప్రభుత్వం గత బడ్జెట్లో 300 కోట్లు కేటాయించి సంవత్సరకాలంలో 1200 కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి రైతులకు అందించామన్నారు.రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రిన్సిపల్ కార్యదర్శి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ కోకో పంట సాగులో తక్కువ ఖర్చుతో,నాణ్యమైన పంట అధిక దిగుబడి, రైతుకు లాభసాటిగా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు.జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 44 వేల 984 ఎకరాలలో కోకో సాగవుతూ,10 వేల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తితో దేశంలోనే ఏలూరు జిల్లా ప్రథమస్థానంలో ఉందన్నారు. జిల్లాలో అదనంగా 1200 హెక్టార్లలో కోకో పంట వేసేలా 15 వేల మంది రైతులకు శిక్షణ అందించామన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకో ఉత్పత్తికి రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సులో శాస్త్రవేత్తల సూచనలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సు శాస్త్రవేత్తలు అందించే సూచనలతో కోకో రైతులు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన కోకో అధిక దిగుబడి సాధించాలన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో దేశంలో చింతలపూడి నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలోనే అధిక కోకో ఉత్పత్తి చేస్తున్న ఏలూరు జిల్లాలో కోకో ప్రాసెసింగ్ యూనిట్లు, చాకొలేట్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ కమీషనర్ కె. శ్రీనివాసులు, ఏలూరు ఉద్యానవన శాఖాధికారి సాజా నాయక్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్ ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బంది మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, ఉద్యానవన విభాగానికి చెందిన జాతీయ సంస్థల డైరెక్టర్లు,అధిపతులు , ప్రముఖ పరిశోధనా సంస్థలు, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ప్రతినిధులు, ప్రముఖ జాతీయ బ్యాంకు ప్రతినిధులు,, కోకో ప్రాసెసింగ్ పెట్టుబడి దారులు, కోకో అభ్యుదయ రైతులు, ప్రభుత్వ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ని, ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్, హార్టికల్చర్ ఉన్నతాధికారులను దుశ్శాలువాలతో సత్కరించారు. వివిధ కంపెనీలు, బ్యాంకర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు.

# కరుడుగట్టిన దొంగ అరెస్టు

మొదటిపేజి తరువాయి

ఇచ్చిన ఫిర్యాదు మేరకు కైకలూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణ చేపట్టిన పోలీసులకు పాత నేరస్తుడైన గుంటూరు జిల్లాకు చెందిన కంచర్ల మోహన్ రావు కైకలూరు రైల్వే స్టేషన్ రోడ్‌లో పోలీసులకు చిక్కాడు. అతని వద్ద నుండి 16కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.ముద్దాయిపై 41 కేసులు ఉండగా వాటిలో 29 కేసుల్లో అతనికి శిక్ష పడింది. ఇతనిపై చార్జ్ షీట్ తెరవనున్నామని డిఎస్పి తెలిపారు.ప్రజలందరూ ఊళ్ళకు వెళ్లే సమయంలో పోలీస్ ఎల్‌హెచ్ ఎంఎస్‌యాప్‌ను వినియోగించి తమ గృహాలకు పోలీసుల రక్షణను ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పీ సూచించారు.

# మాజీ సిఎం జగన్ దృష్టికి పొగాకు రైతుల సమస్యలు

మొదటిపేజి తరువాయి

పెంచుట వలన వ్యాపారస్తులు పన్నులు చెల్లించలేక మాపొగాకుకొనుగోలుచేయలేరని చెబుతున్నారు. ఉదాహరణగా మైసూరులో జరుగుతున్న మార్కెట్‌ను ఆకస్మికంగా కొనుగోలును ఆపివేశారు.ఇప్పటికే ఆంధ్రా,తెలంగాణలో పండిన పొగాకు సుమారుగా 230 మిలియన్ల పంట అమ్మకానికి సిద్ధంగా ఉంది. పెంచిన టాక్స్‌లు తగ్గించి రైతాంగుకు న్యాయం చేయాలని రైతులు ఇప్పటికే 15 రోజుల నుండి రాజకీయ నాయకులకు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను కలిసి విన్నవించారు. 2021–22 సీజన్‌లో వ్యాపారస్తులు ఆంధ్రా పొగాకు కొనలేమని వదిలి వేసినపుడు జన్మోహన రెడ్డి రైతులకు జరిగే నష్టాన్ని అర్థం చేసుకొని ఆ రోజు 350 కోట్ల రూపాయలుమార్క్ ఫెడ్‌కి ఇచ్చి పొగాకు కొనిపించి రైతులను ఆదుకున్నారు. ఆయన ఈ సమస్యపైఎంతో సానుకూలంగా స్పందించారు. పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డికి,రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డికి ఫోన్ కాల్ చేసి బడ్జెట్‌లో ఈ విషయంపై గట్టిగా ఎదుర్కొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. తాను కూడా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో ఈ విషయంపై మాట్లాడి సమస్య పరిష్కారం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ బృందంలో రైతు సంఘం అధ్యక్షుడు సత్రం వెంకట్రావు, ఉపాధ్యక్షులు అట్లూరి సతీష్,రైతు సంఘం డైరెక్టర్ సత్తెనపల్లి వీర్రాజు , సత్య నారాయణ పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి, పుష్కరాలపై ఎమ్మెల్యే నాయకర్ సమీక్ష



**నరసాపురం, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు,రాబోయే పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమసందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, నరసాపురం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. రాబోయే పుష్కరాల దృష్ట్యా పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అన్నింటినీ ముందుగానే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అభివృద్ధి పనులన్నీ నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులతో పాటు మండల అధికారులు పాల్గొన్నారు.

# పడమర వీధి అమ్మవార్ల జాతర ముగింపునకు పటిష్ఠ ఏర్పాట్లు

– 1వ తేదీ కుంభం,2వ తేదీ కొర్ల బండి ఊరేగింపునకు లక్షలాదిగా జనం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** పడమర వీధి అమ్మవార్ల జాతర ముగింపు కార్యక్రమానికి ఇతర ప్రాంతాల నుండి తరలివచ్చే లక్షలాదిమంది ప్రజానీకానికి,స్థానిక ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు.శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో.శు క్రవారం సాయంత్రం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కమిషనర్ డి.శ్రీనివాస్,డిప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డితో కలసి కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు 16 సర్కిల్స్ సానిటరీ ఇన్స్పెక్టర్లు,శానిటేషన్ మేస్త్రీలు,ఇంజనీరింగ్ సెక్షన్ డీ.ఈలు,ఏ.ఈలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ. పడమర వీధి అమ్మవార్ల జాతర ముగింపు సందర్భంగా ఆదివారం 1వ తేదీన కుంభం పోసే రోజు,సోమవారం 2వ తేదీ కొర్ల బండి ఊరేగింపుకు వివిధ రాష్ట్రాలు,వివిధ జిల్లాలు,చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సుమారుగా 7 లక్షల మంది పైగా ప్రజానీకం తరలివస్తారని అంచనా వేశామని జాతర కమిటీ అధ్యక్షులు చోడే బాలు తెలిపారు అన్నారు. అమ్మవార్లను దర్శించు కోవడానికి వస్తున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతంలో శానిటే షన్ విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్లు మేస్త్రులు,సిబ్బందిని మినహాయించి. శానిటేషన్ విషయంలో అదనంగా 6గురు ఇన్స్పెక్టర్లు,6గురు మేస్త్రీలు, 150 మంది సిబ్బందితో మూడు షిఫ్టులుగా డ్యూటీలు వేశామ న్నారు.సిబ్బందికి కావలసిన యాప్రాన్లు,చేతి గ్లౌజులు,మాస్కులు కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించామని ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు.ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు కొర్ల బండి ఊరేగింపు వెళ్లే రూట్లో గుంటలు పూడ్చివేసి, అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను,చెట్లు కొమ్మలను తొలగించారన్నారు.జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఇప్పటికే మూడు దఫాలుగా మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారన్నారు. ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు,అంబులెన్స్,ఫైర్ ఇంజన్ కూడా ముందస్తుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు.

## కుష్టి వ్యాధి అనేది సాధారణ బ్యాక్టీరియా - ఇది శాపం కాదు



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: ప్రపంచ కుష్టువ్యాధి నివారణ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఒక గొప్ప ఉద్దేశ్యం ఉందని ప్రభుత్వం వైద్యాధికారి డా|జె. జగన్ మోహన్ అన్నారు. ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా భారతదేశంలో జనవరి 30న జాతీయ కుష్టి వ్యాధి నివారణ దినోత్సన్ని నిర్వహిస్తారు.జాతీయ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లి సచివాలయంలో శుక్రవారం డా' జగన్మోహన్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి అనేది ఒక సాధారణ బ్యాక్టీరియా వచ్చే వ్యాధిని, ఇది శాపం కాదని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం 13వ తేదీ వరకు ప్రభుత్వ నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి ఎం ఆనంద్ కుమార్, ఆగిరిపల్లి పంచాయతీ ఈ వో వరలక్ష్మి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ దేవస్థానంలో విశేష పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారు శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ బృందం పూజలు నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ ఆలయంలో ఇప్పటివరకు 83 చండీ హోమాలు పూర్తి చేశామని,ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా 84వ చండీ హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి వెండి చీర తయారీకి భక్తులు,దాతలు విరాళాలు ఇచ్చి, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.చిట్టూరి సుబ్బారావు నేతృత్వంలో నూకాంబిక ప్రసాద్ వితరణ భక్త బృందం సభ్యులు పులిహోర ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొమ్మినేని వెంకట రమణ,ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబు, పోలుపర్తి జీవీఎస్ కె రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్ఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించాము. పాఠ శాల శాశ్వతదాత లావణ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ జి స్వరూప్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా హౌస్లో ప్రార్థన కార్యక్రమానికి హాజర ఆగుటకు వెళుతూ హత్య చేయబడ్డాడు.నమ్మిన సిద్ధాంతానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధపడాలని విద్యార్థులకు వివరించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేయాలి



ఉండి, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ధనికొండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీ వర్ధంతి సందర్భంగా ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ధనికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఉపాధి పనుల ద్వారానే జీవన ఉపాధి కలుగుతుందని అటువంటి ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు గాంధీ సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి గాంధీ పేరు ఉచ్చరించకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల పేరు మార్చిందని గుర్తు చేశారు.ఉపాధి హామీ శ్రామికులకు న్యాయం జరిగే వరకూ సిఐటియు వారి పక్షాన పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చీర్ల శేషు, రామకూరి వెంకటరత్నం, పెళ్లూరి సుబ్రహ్మణ్యం, నక్కా వెంకటేశ్వర్లు, సోము కన్నయ్య, పాపారావు, గొల్లయ్య పాల్గొన్నారు.

## వీరభద్ర తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ఐ చెన్నారావు





కామవరపుకోట, మేజర్ న్యూస్ : కామవరపుకోటలో జరుగుతున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలను శుక్రవారం తడికలపూడి ఎస్సై చెన్నారావు పరిశీలించారు. ఆకతాయిలు వెకిలి చేష్టలు చేయకుండా ఉండాలన్నారు. ఇప్పటికే అల్లరి మూకలను బైండోవర్ చేసినట్లు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగే గండ దీపాల సందర్భంగా 50 మంది పోలీస్ సిబ్బందితో రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాలు సిసి కెమెరాలతో పాటు మఫ్టీలో పోలీసులు నిఘా ఉంచడం జరిగిందన్నారు. కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## చందు సుబ్బారావు మృతి సాహితీ రంగానికి తీరనిలోటు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మార్క్సిస్టు మేధావి, అభ్యుదయ రచయితల సంఘం ప్రముఖులు చందు సుబ్బారావు మృతి సాహితీ రంగానికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.చందు సుబ్బారావు అభ్యుదయ రచయితల సంఘంలో క్రియాశీలక సభ్యులుగా పనిచేస్తూ స్త్రీవాద,రాజకీయ శాస్త్రీయ అంశాలపై అనేక వ్యాసాలు పుస్తకాలు రచించారని కొనియాడారు.సాహితీ రంగంలో తనదైన ముద్రవేశారని తెలిపారు.అనేక ప్రగతిశీల పుస్తకాలు రచించారని, ఆయన మరణం అభ్యుదయ సాహితీ ఉద్యమానికి,శాంతి స్నేహ ఉద్యమాలకు తీరని లోటన్నారు.ఆయన మృతికి ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్

– మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**నర్సాపురం,మేజర్న్యూస్ :** వెంకన్న ఆస్తులు కొట్టేయలన్న కుట్రతో పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కల్తీ చేయించారని మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మండిపడ్డారు.శుక్రవారం ఆయన నరసాపురంలోని మత్స్యకార కార్పొరేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టంచేసిందన్నారు. పామాయిల్, ఇతర కెమికల్స్ తో తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని, నెయ్యిలేదని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టం చేసిందన్నారు. జంతుకొవ్వు లేదు కదాఅని చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి వైసీపీ బ్యాచ్ బుకాయిస్తోందన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ జరగడం వాస్తవమన్నారు. మద్యం కల్తీ చేయడమే కాకుండా చివరికి వెంకన్న ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని మండిపడ్డారు. కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఇఫ్టూ అనుబంధ గౌతమి ఆగ్రో ఇండస్ట్రీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం వంగూరులోని ఫ్యాక్టరీ వద్ద ఇఫ్ట్ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బద్దా వెంకట్రావు ఇఫ్టూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మోడీ షా సర్కార్ తీసుకొచ్చినా 4 లేబర్ కోడులు రద్దు చేయాలని మోడిష కార్మిక హక్కుల హరిస్తూ నాలుగు లేబర్ కోడెలను ప్రవేశపెట్టి కార్మికులను కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసులుగా చేయాలనే దురుద్దేశంతో నాలుగు లేబర్ కోడులను ముందుకు తీసుకొచ్చారని వాటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల ఉద్యమాన్ని చేపట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరించవద్దని,10 గంటల పని దినాలను వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన వారు పద్మ, రంగమ్మ,బేబీ,రాణి,కృప,మోతి భవాని,దుగ్గిరాల లక్ష్మీ, అనసూయ, వర్మ, శ్రీను, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రహదారులను ధ్వంసం చేస్తే తాము నిర్మిస్తున్నాం





– శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** వైసీపీ పాలనలో అభివృద్ధి చేయకుండా రహదారులను ధ్వంసం చేస్తే తమ ప్రభుత్వంలో రహదారుల నిర్మిస్తూ నియోజకవర్గంలో 100 కోట్లు నిధులతో అభివృద్ధి చేశాం, మండలంలోని రూ.13 కోట్లతో బీటీ రోడ్లు నిర్మిస్తున్నామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని వంకవారిగూడెం నుండి జీలుగుమిల్లి వరకు బిటి రోడ్డు, అశ్వరావుపేట వాగుపై వంతెన నిర్మాణానికి రూ.1 కోటి 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రోడ్లు గుంతల మయమై ప్రయాణికులు నరకయాతన అనుభవించారని గుర్తు చేశారు. నూతనంగా నిర్మించే బీటీ రోడ్లు జీలుగుమిల్లి వంకవారి గూడెం, బర్రింకలపాడు నుండి రాచన్నగూడెం, బర్రింకలపాడు నుండి దర్భ గూడెం,జీలుగుమిల్లి నుండి టీ నర్సాపురం వరకు బీటీ రోడ్లను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలుతో అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వీధి వీధికి తిరుగుతూ ప్రజలను ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న చిన్న వ్యాపార దుకాణంలో సాధారణ వ్యక్తిగా బల్లపై కూర్చుని గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే వెంకటలక్ష్మి, వైస్ ఎంపీడీవో రత్నకుమారి,జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్య నారాయణ రాజు,కూటమి నాయకులు తమ్మన సాంబశివరావు, కోర్సదుర్గారావు, పసుపులేటి ప్రసాద్, సర్పంచ్ కుంజ పార్వతి, కుంజ చిన్నరాముడు, వంకా రామకృష్ణ పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ రామను జం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జాన్‌వెలస్లీ,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు శాంతినగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌కు అంతారాయం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు శాంతినగర్ సెక్షన్ పరిధిలో ఉన్న శనివారపు పేట 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో వున్న 11కెవి శనివారపు పేట ఫీడర్‌లోని శనివారపు పేట మెయిన్ రోడ్, గాలిగోపురం,మార్కెట్ సెంటర్, కుమ్మరిగుంట,హై స్కూల్ ఏరియా,గంగానమ్మ టెంపుల్, ప్రాంతాలలో లైన్ మరమత్తులు,చెట్లు కొమ్మలు తొలగించు నిమిత్తం ఈనెల 31వ తేది శనివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు డివిజన్ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం. అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

# పశువుల పెంపకంలో శాస్త్రీయ యాజమాన్య విధానాలపై అవగాహన



**భీమడోలు,మేజర్ న్యూస్ :** పశువుల పెంపకంలో రైతులు శాస్త్రీయ యాజమాన్య విధానాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, పాడి పెంపకాన్ని అదనపు ఆదాయ వనరుగా మార్చుకోవాలని, పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను గ్రామాల వారీగా నిర్వహిస్తున్నారు. పోలసానిపల్లిలో నిర్వహించిన శిబిరాన్ని సర్పంచ్ శుక్రవారం ప్రారంభించారు. ఇదే క్రమంలో గ్రామాల వారీగా నిర్వహిస్తున్న శిబిరాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సందర్శించారు. పాడి రైతులతో మాట్లాడారు. మండల పశువైద్యాధికారి, డాక్టర్ రమ్య శిబిరంలో వైద్య సేవలను అందిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ భీమడోలు ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఇకుర్తి సాయి రమేష్ శిబిరాల నిర్వహణ కు సహాయ సహకారాలను అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమ్య మాట్లాడుతూ గత సంవత్సరం పోలసానిపల్లిలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ రోగ తరహా లో ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. శిబిరంలో పశువులతో పాటు , మేకలు, గొర్రెలు, కోళ్ళలకు వైద్యం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాలకు చెందిన పశు సంవర్ధక శాఖ సహాయకులు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తాం

– బి.కె.ఎం.యు., జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.ఎం.యు.,)జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ శుక్రవారం స్థానిక డి మార్ట్ సెంటర్‌లో గాంధీ విగ్రహం వద్ద బి.కె.ఎం.యు.జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు.తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వామపక్షాలు , వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య బి కె ఎం యు నిరసన దీక్షకు పూర్తి మద్దతు తెలిపి మాట్లాడుతూ కేంద్రంలో నూతనంగా తీసుకొచ్చిన విబి జి రాంజీ పథకానికి కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం చొప్పున నిధులు కేటాయిస్తే కొత్త పథకం ప్రభావం వలన ఇప్పటికే అప్పులలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై మరింత భారం పడి పథకం అమలు భారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నిరసన దీక్షలో బి కేయంయు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు,ఏలూరు మండల కార్యదర్శి పొటేలు పెంటయ్య,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పి కిషోర్,నాయకులు బుగ్గల ప్రభాకర్,యడ్లపల్లి రమేష్,మధుర అలెక్స్,మద్దుల వెంకటస్వామి, బోడి గడ్డ ఏసు పాదం,అరిగెల రాజు,బొల్లె యేసు రత్నం,యడ్లపల్లి సుబ్బారావు,ఏపూరి వెంకన్న, ఏఐటీయూసీ నాయకులు ఏ అప్పలరాజు, బుగత జగన్నాథరావు, కడుపు కన్నయ్య,పోలా భాస్కర్, బత్తుల బుజ్జి,గేదెల నాగేశ్వరరావు, కనకం జగన్మోహనరావు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అపోహలు వద్దు





**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** కుష్టి వ్యాధి పట్ల ప్రజలు అపోహలు విడనాడాలని తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి బాబు తెలిపారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి పట్ల అవగాహన, కుష్టు రోగుల విషయంలో వివక్ష తొలగించే అంశంపై తాడిచెర్లలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సారథి మాట్లాడారు.కుష్టు వ్యాధి పట్ల ప్రభుత్వం అమలు చేస్తున్న అవగాహన కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజల్లో ఉన్న అపనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్నారని.. ప్రజలు వారికి సహకరించాలని ఆయన కోరారు.ఆరోగ్య విస్తరణ అధికారి నల్లా అప్పారావు మాట్లాడుతూ కుష్టు వ్యాధికి చికిత్స ఉందని,చర్మంపై ఎవరికి అయినా స్పర్స లేని మచ్చలు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మంగరాజు, సిహెచ్ఓ యశోద, ఏఎన్ఎంలు రత్నకుమారి, జయశ్రీ,ఆశా వర్కర్లు లక్ష్మీ కుమారి,జయ మనీ,దేవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు అమూల్యం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు అమూల్యమని పలువురు కొనియాడారు. మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దూబగుంట్ల బాపిరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణ ఛాంబర్ ప్రెసిడెంట్ వందనపు వెంకటేశ్వర రావు,మహంకాళి రాంబాబు, కర్పూరం జనార్ధన్,టీవీబిఏ రామ తారకం,తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర మరువలేనిది



**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** గొప్ప ఆశయాల గల జాతిపిత మహాత్మాగాంధీ లాంటి వ్యక్తి భారత దేశానికి ఎంతైనా అవసరమని స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన వారిలో గాంధీ పాత్ర మరువ లేనిదని ఆయన క్విట్ ఇండియా, దండి లాంటి ఉద్యమాలు చేపట్టి భారతదేశాన్ని స్వతంత్ర భారతదేశంగా తీర్చిదిద్దిన ఘనత మహాత్మా గాంధీదేనిని ఎస్.వి.కె.పి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.వి.అప్పారావు అన్నారు. కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 79 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గాంధీ ఆశయాలను నెరవేర్చాలని దేశం పట్ల భక్తి భావం గౌరవం పెంచుకుని దేశానికి మంచి పౌరులుగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. విద్యార్థులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ తానేటి దివాకర్,ఆర్.ఎన్.శ్రీనివాస్,పి.మీరయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ, జె.మురళీకృష్ణ, కె.లక్ష్మీకాంతమ్మ కె.సురేష్ బాబు,ఎం.హేమ శ్రీకాంత్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి పేరుతో రూ.250 కోట్లు దోపిడీ





- వైసీపీ నాయకుల ముఠా గుట్టు రట్టు చేసిన సిట్
- సిట్' రిపోర్టులో క్లీన్‌చిట్ ఇచ్చినట్లు వైసీపీ హడావుడి
- పసుపు నీళ్లతో ఆలయం శుద్ధి చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు మేజర్ న్యూస్ :** తిరుమల వెంకన్న లడ్డూను అపవిత్రం చేసేలా కల్తీ నెయ్యి తయారు చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు రూ.250 కోట్లు దోపిడీ చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. నెయ్యిలో కల్తీ జరిగిందని, కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని సిట్ దర్యాప్తు, చార్జిషీట్ ద్వారా బట్టబయలైందని ఇప్పుడు వైసీపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. శుక్రవారం తణుకు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ కూటమి నాయకులతో కలిసి వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లడ్డూ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతకు ముందుకు ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావుకు గుడి మెట్లు ఎక్కే అర్హత లేదంటూ పసుపు నీళ్లతో మెట్లు శుద్ధి చేశారు. అనంతరం నరేంద్ర సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మీడియాతో మాట్లాడారు. తిరుపతి వెంకన్న ప్రసాదం విషయంలో జరిగిన మహా కల్తీ సిట్ రిపోర్టు ద్వారా గుట్టు రట్టయ్యిందన్నారు. తాము ఏం తప్పు చేయలేదని చెబుతున్న వైసీపీ నాయకుల ముఠా ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. నెయ్యి కల్తీ చేయలేదు.. స్వామి వారికి ద్రోహం చేయలేదని వైసీపీ నేతలు ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. చిన్న కేసు కదా అని పరకామణిలో దొంగతనం చేసిన వాళ్లను జగన్‌మోహన్‌రెడ్డి వెనుకేసుకుని రావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తణుకు నియోజకవర్గంలో సైతం గుడులను బ్రష్టు పట్టించారని ఆరోపించారు. దువ్వ దానేశ్వరి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణానికి రూ.కోటి నిధులు తీసుకువస్తానని, రూ. 25 లక్షలు విరాళం ఇస్తానని ప్రకటించిన మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు కనీసం రూపాయి కూడా నిధులు తీసుకురాలేదన్నారు.

## నేడు జిల్లాలో పర్యటించనున్న జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి



**భీమవరం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈనెల 30వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు తాడేపల్లి నివాసం నుండి నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి రాత్రి 8 గంటలకు భీమవరం చేరుకుని రాత్రి బస చేస్తారు. 31వ తేదీ ఉదయం 90 గంటలకు మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఉదయం 9:30 గంటలకు భీమవరం 9వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలోనూతనంగా సుందరీకరించిన మున్సిపల్ పార్కును ప్రారంభిస్తారు. ఉదయం 9:45 గంటలకు 6వ వార్డు బొక్క వారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన ఏర్పాటుచేసిన డిఆర్సి సమావేశంలో పాల్గొంటారు. భోజనం విరామం అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుండి 4. గంటల వరకు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4 గంటలకు భీమవరం నుండి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారని జిల్లా సమాచార శాఖ ఇక ప్రకటనలో తెలిపింది.

## మహాత్మునికి ఘన నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక నేతలు, కార్యాలయ సిబ్బంది మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కలిగించి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ఆయన చేసిన కృషిని, త్యాగాలను ప్రస్తుతించారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# వై యన్,మహిళా కళాశాలల్లో గాంధీ వర్ధంతి






**నరసాపురం,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల గాంధీ అధ్యయన కేంద్రం, బి జి బి ఎస్ మహిళా కళాశాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని,ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి అంజలి ఘటించారు.వైయన్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కోశాధికారి పోలిశెట్టి రఘురామారావు హాజరై మాట్లాడుతూ, 'ప్రపంచమంతా గాంధీ బాటలో సత్యం,శాంతి, అహింస అనే ఆయుధాలకు ప్రాముఖ్యత పెరిగిందని, శాంతి మంత్రాన్ని జపించి భారతదేశం విధానాన్ని చాటి చెప్పడం జరిగిందని కొనియాడారు. మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి నూలి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశ స్వాతంత్రం కోసం, ఐక్యత కోసం గాంధీజీ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీరజ ,వైయన్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రంగినీడి వెంకట సుబ్బారావు, డాక్టర్ పులపర్తి వెంకటసుబ్బారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ వి రంగారావు,వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎన్. చింతారావు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఆర్ పార్థసారథి, ఐ క్యు ఏ సి సమన్వయకర్త గంధం శ్రీరామకృష్ణ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కొప్పినీడి శేఖర్, డాక్టర్ అప్పన ఫణి, డాక్టర్ బి. ఆనంద్ కుమార్, డాక్టర్ కె వి ఆర్ బి వరలక్ష్మి, సోమశేఖర్, పరిమి రామకృష్ణ, సి హెచ్ ఆర్ వి ఆర్ ప్రసాద్, బయో కెమిస్ట్రీ శ్యాంబాబు, మారుతీ రావు,చింతా బాలరాజు,ఇంటి ప్రభాకర్ రావు,కంప్యూటర్ వీరాస్వామి, సౌజన్య, డెల్స్ లీ, కామర్స్ గంగా, వరలక్ష్మి, హెచ్. ఆర్.డి. డైరెక్టర్ చినమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతికతను సరిగా వినియోగించాలి

**– ఆధ్యాత్మిక ప్రచార కర్త రాధా మనోహర్ దాస్**



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక ప్రచార కర్త రాధా మనోహర్ దాస్ శుక్రవారం కైకరంలో పర్యటించారు తొలుత తూర్పు వీధి సుందర సీతా రామస్వామి కళింగ రామాలయంలో భక్తులనుద్దేశించి ప్రసంగించారు. తదుపరి స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి,భక్తులకు నిత్య జీవనంలో మెలగాల్సిన విధానం, భక్తి మార్గం పై ప్రసంగించారు. అనంతరం ఇటీవల శత వర్ష సమర్చనం పొందిన 100 వ వసంతంలోకి అడుగు పెట్టిన జాటావల్లభుల జగన్నాథం ను ఆయన కలిసి, పలు ఆధ్యాత్మిక, దైవ అంశాలపై ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు పౌరాణిక, దార్మిక అంశాలపై స్థానికులతో ప్రస్తావించారు. రాధా. మనోహర్ దాస్ ప్రసంగిస్తూ అధునాతన సాంకేతికతను సరిగా వినియోగించక పోతే మానవ జీవనం దుర్భరం అవుతుందని, ముఖ్యంగా యువత సరిఅయిన వ్యక్తిత్వం అలవార్చుకోవాలని పిలుపు నిచ్చారు. జగన్నాథం పారమార్థిక అంశాలను గ్రహించి, ప్రవర్తించడం ముఖ్యమన్నారు. ఆధ్యాత్మిక శక్తి మనిషికి క్రమశిక్షణ, నిబద్ధతలను అలవరచగలదన్నారు.

## కుష్టు వ్యాధి రహిత భారత్‌గా మార్చడానికి కృషి చేయాలి




**దెందులూరు,మేజర్ న్యూస్ :** దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శుక్రవారం వేగవరం,దెందులూరు మండలం డామియన్ లేప్రోసి సెంటర్ నందు కుష్టు వ్యాధి పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిస్టిక్ లెప్రసీ, టీబీ అండ్ హెచ్ఐవి ప్రాజెక్ట్ ఆఫీసర్ డా.ఎన్.లక్ష్మీనారాయణ,డా. వై.ఎస్.చక్రధర్, డామియన్ లేప్రోసి సెంటర్ సిస్టర్ రోషిని పాల్గొన్నారు.డా.ఎన్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "భారతదేశాన్ని కుష్టు వ్యాధి రహితంగా మార్చడానికి మనం కలిసి పనిచేయాలి. కుష్టు వ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభిస్తుంది. అనుమానిత కుష్టు వ్యాధి కేసులను వీలైనంత త్వరగా గుర్తించడానికి ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే చేస్తున్నారని తెలిపారు.అనంతరం సంస్థ కో- ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నయం చేయగలము, నిజమైన సవాలు కళంకం" అనేది ఈ సంవత్సరం థీమ్ అని "ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవాన్ని పాటించడం లక్ష్యం అని వివరిచారు.ఈ కార్యక్రమంలో డామియన్ లేప్రోసి సెంటర్ సిబ్బంది,డి. డి. ఆర్.సి. సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాట్లో ప్రతిభ కనబరిచిన తణుకు శ్రీ చైతన్య




**తణుకు,మేజర్ న్యూస్;** దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పోటీ పరీక్షలలో నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పరీక్ష ఒకటి. ఈ పరీక్షలలో తణుకు శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారు. 9 మంది విద్యార్థిని విద్యార్థులు 1000 రూపాయలు చొప్పున బహుమతులు అందుకున్నారు. వీరికి నగదు బహుమతితోపాటు బంగారు పతకము, ప్రశంసా పత్రములను సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ రజిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగ రజిని మాట్లాడుతూ అద్భుతమైన పోటీతత్వాన్ని కలిగే విధంగా శ్రీ చైతన్య కరికులం తీర్చిదిద్దబడిందని, దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకొని విజయం సాధించాలని తెలియజేశారు. విజేతలకు ఏజీఎం పార్థసారథి, పతక విజేతలకు రీజనల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్, కోఆర్డినేటర్ రామారావు అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసరావు, సి ఇన్చార్జి మణికంఠ, గణిత, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు,కాలువలు, చెరువుగట్ల పై ఆక్రమణలు తొలగించాలి

– జిల్లా రెవెన్యూ అధికారి
బి.శివన్నారాయణ రెడ్డి



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి శుక్రవారం ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా వాచ్ డాగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఇరిగేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్ పరిధిలో వాటర్ బాడీస్ తదితర ఆక్రమణలను తొలగించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి ఎన్ని ఎకరాలు ఆక్రమణలలో ఉన్నది, ఏ మేరకు తొలగింపు కార్యక్రమం చేపట్టారు సమీక్షించారు. డివిజనల్, మండల స్థాయిలలో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి వారం ఆక్రమణల తొలగింపుపై చేపట్టవలసిన కార్యాచరణ పై చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇరిగేషన్ శాఖకు సంబంధించి ఆక్రమణదారులకు తాసిల్దారుల ద్వారా నోటీసులు అందజేసి,వాటిని తొలగించడానికి చర్యలు తీసుకొని ప్రగతి నివేదికలను అందజేయాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆక్రమణల తొలగింపుపై పర్యవేక్షించాలని డిఆర్ఓబి.శివన్నారాయణ రెడ్డి అధికారులు ఆదేశించారు. ఈ గూగుల్‌మీట్లోరెవెన్యూడివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ ఎండిఓలు,ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** పేదల ఆరోగ్య భద్రతకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పూర్తి భరోసా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. శుక్రవారం జీలుగుమిల్లి మండలంలో అనారోగ్య పాలైన నిరుపేదలు ఏడుగురు లబ్ధిదారులకు సుమారు రూ.5 కోట్ల 92 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆరోగ్య సమస్యలు ఆర్థిక భారంగా మారకుండా ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయ నిధులు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

అలాగే దర్భ గూడెం లోని ఎస్సీ కాలనీలో మండల పరిషత్ నిధుల నుంచి మూడు లక్షల రూపాయలతో త్రాగునీటి బోరుకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు కోన కుమార్ బాబు, రాయి సుబ్బారావు, తమ్మన సాంబశివరావు, బుడిపుట్టి చిరంజీవి, తమ్మన నాగేశ్వరావు, అలవాల గగిరెడ్డి, అక్కిసెట్టి విజయప్రసాద్, కోనేటి హనుమంతరావు, బొర్రా సురేష్, దుర్గారావు, పద్మారావు, ఉలవలు శివ, చామన శేఖర్, నారగాని నరేంద్ర, కక్కిరాల శ్రీను, కాగితాల సూర్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు,లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం



**నరసాపురం, మేజర్ న్యూస్:** నేతన్నల జీవితాల్లో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మాట్లాడుతూ వేలాది కుటుంబాలకు జీవనాధారమైన ఈ రంగాన్ని రక్షించడం మన ప్రభుత్వంబాధ్యత. చేనేత కేవలం ఒక వృత్తి కాదు అది మన సంస్కృతి, మన సంప్రదాయం, మన గౌరవం నేతన్నకు విద్యుత్ బిల్లు కూడా ఒక పెద్ద భారం. పెరిగిన ఖర్చులు, తగ్గిన ఆదాయాలతో ఎన్నో కుటుంబాలు చేనేత వృత్తిని వదిలేయాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి అన్నారు.

ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ , మావూరి ఆనంద్ కుమార్,కాగిత వెంకటేశ్వరరావు, ఆకాశపు వేణు,దేశంశెట్టి సత్యనారాయణ,ఒగ్గు సత్యనారాయణ,బొమ్మిడి అర్జున్ రావు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, అల్లంక నాగేశ్వరావు,మొగుండా శివ,రాపర్తి సత్యనారాయణ,సమతం వెంకటేశ్వరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో కొత్త జీవో రద్దు చేయాలి : సిపిఎం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కొత్త చట్టం వి బి జి రాంజీ నీ రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు లక్ష్మణేశ్వరం గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం అమలుకు కేటాయించవలసిన నిధులను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వంపై భారం వేయడం అంటే ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని ఆయన అన్నారు.

గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే ఈ చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయడానికి అధిక నిధులు కేటాయించి కూలి రేట్లు పెంచవలసిన తరుణంలో ఈ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. అనంతరం గాంధీ విగ్రహం ముందు పాత ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి దశలవారీగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జల్లి రామ్మోహనరావు, బొక్క శ్రీనివాసరావు, గుబ్బల నాగేశ్వరరావు, కడలి నాగరాజు,యాండ్ర రామకృష్ణ, తంగెళ్ల లక్ష్మీపార్వతి, కడలి దుర్గా మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 'దేశం' కార్యాలయంలో వినతులు స్వీకరించి షరీఫ్, రామరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ప్రజావేదిక ప్రజా సమస్యలపై ఫిర్యాదులు రాష్ట్ర మైనారిటీ సలహాదారు యంఏ షరీఫ్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు స్వీకరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనూ, రాష్ట్ర ప్రజలలోను ఉన్న అనేక సమస్యలు పరిష్కారం కోసం ప్రతివారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

తక్షణం పరిష్కారం అయ్యే సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని, మరి కొన్ని సమస్యలను అధికారులు పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన అనంతరం పరిష్కారం అయ్యేలా ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ డైరెక్టర్ కొలచన పద్మ, శిరగినిడి రాజ్యలక్ష్మి, వాతాడి ఉమా మహేశ్వరరావు, సంకు భాస్కర్ నాయుడు, గుడాల సునీత, జెట్ల నాగేశ్వరావు, పడవల సత్యనారాయణ, నాత్ర నరేష్, బుంగ రమేష్,నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతంలో 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'కు పలు సమస్యలు



– అర్హులందరికీ న్యాయం చేస్తాం : ఎన్డీఏ కూటమి నేతల హామీ

**వాసవి పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి వినతులు వెల్లువెత్తాయి. స్థానిక రావిచెట్టు సెంటర్లోని ఆర్యవైశ్య సత్రం వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు (చంటి) ,మండల ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గ్రామస్తులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారీగా తరలివచ్చారు. ఇందులో ప్రధానంగా పెన్షన్ల కోసం 58 దరఖాస్తులు,ఇంటి స్థలాల కోసం 78 దరఖాస్తులు,రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పన కోరుతూ 30 వినతులు,ఇంటి రుణాల కోసం మరో 2 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నేతలు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ వేదిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ప్రత్యేక కృషి చేస్తారని వారు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వే పేరుతో సచివాలయాలు ఖాళీ - ఎవరెవరు ఎక్కడెక్కడో ?





**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది.సర్వే పేరుతో సచివాలయాలు ఖాళీ అవుతుశీడటంతో వివిధ పనులు నిమిత్తం సచివాలయానికి వచ్చే ప్రజలకు నిరాశ మిగులుతుంది. సిబ్బంది ఎవరు లేకపోవడంతో సమాధానం చెప్పే నాధుడు కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే పేరుతో కొంతమంది తమ సొంత పనులు చూసుకుంటున్నారనే ఆరోపణలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి.

సర్వే చేస్తున్నప్పటికీ అధికారులు ఇచ్చిన టార్గెట్లు పూర్తికాక ఇంటి పన్ను వసూళ్లలో పనులు మందకోడిగా జరుగుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. మండలంలోని నూతి రామన్నపాలెం సచివాలయంలో సమాధానం చెప్పేందుకు సిబ్బంది ఎవరు లేకపోవడంతో పనుల నిమిత్తం వచ్చినవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆఫీసు తాళాలు తీసి వెళ్లిపోయారని ఎవరు ఎక్కడికి వెళ్లారో తెలియదని పని నిమిత్తం వచ్చిన బాధితులు తెలిపాడు. సిబ్బంది కోసం బాధితులు గుమ్మాల వద్ద కూర్చొనికుని పాట్లు పడుతున్నారు. మూమెంట్ రిజిస్టర్ లో ఏదో ఒక టైంలో వచ్చి సంతకాలు పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అక్కడ పనిచేసే సిబ్బంది కొంతమంది దూర ప్రాంతాల నుండి రావడంతో ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో సమాధానం చెప్పేందుకు ఒక్కరైనా లేకపోవడం బాధాకరమని బాధితులు వాపోతున్నారు.

ఇదిలా ఉండగా సచివాలయ భవనానికి పేరు కూడా రాయించలేని పరిస్థితిలో అధికార సిబ్బంది ఉన్నారని ప్రజలు మండిపడుతున్నారు. సచివాలయం పక్కనే నిలబడి సచివాలయం ఎక్కడ అని అడిగి పరిస్థితి ఏర్పడిందని ప్రజలు చెబుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు సమాధానం చెప్పేందుకు ఎవరినైనా ఏర్పాటు చేసేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసిన సీఎం చంద్రబాబు

**– నేడు రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో పూజలు**

**– వైసిపి ఎంబిసి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెండ్ర వీరన్న**



**నరసాపురం,మేజర్ న్యూస్ :** గత కొన్ని నెలలుగా భారతదేశంలోనే ఒక ప్రతిష్టాత్మకం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో లడ్డు ప్రసాదములో. పంది కొవ్వుతో తయారుచేసిన నెయ్యిని లడ్డులో కలిపారని ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల ప్రపంచవ్యాప్తంగామనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోపణలు చేశారని అన్నారు.దీనికి అంతటికే కారణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులేనని కూటమి నేతలు అనడం తెలిసినదే, ఈ విషయంపై ఇటీవల సీబీఐ సిట్ దర్యాప్తులో చేసి నిజాలు బయటపెట్టారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పెండ్ర వీరన్న అన్నారు. కూటమి నాయకులు కుట్రపూరితంగా. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై బురద జల్లడానికి, భక్తుల మనోభావాలను దెబ్బతీయడానికి తిరుపతి లడ్డూను రాజకీయం చేశారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా, పార్టీ అధిష్టానం పిలుపుమేరకు 31 వ తేది శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో, దేవాలయాల్లో పూజలు నిర్వహించి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారు. కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ పూజలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది, ఈ కార్యక్రమాన్నికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని పెండ్ర వీరన్న పిలుపునిచ్చారు.



# గొంతులో అన్నం ముద్ద అడ్డుపడి చిన్నారి మృతి

**జంగారెడ్డిగూడెంమేజర్ న్యూస్ :** మార్కండేయ పురంలో గొంతులో అన్నం ముద్ద అడ్డుపడి రెండేళ్ల ర్యాలీ జెస్సి దివానా మృతి చెందింది.తల్లి భాను శిరీష నానమ్మ వెంకటరమణ పట్టణంలో పనిమీద బయటికి వెళ్లారు మధ్యాహ్నం సమయంలో తండ్రి ఆంజనేయులు కుమార్ జెస్సి దివానాకు ముద్దపప్పు అన్నం కలిపి తినిపిస్తుండగా గొంతులో అడ్డుపడింది దీంతో చిన్నారి ఒకరిబిక్కిరి అయి స్పృహ కోల్పోయింది వెంటనే తండ్రి జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించుగా అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# మాజీ డిప్యూటీ సిఎం 'కొట్టు'తో విభేదాలు లేవు

**– వైసిపి ఇన్‌చార్జి వడ్డీ రఘురామ్ నాయుడు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం పట్టణం సవిత్రు పేటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు పత్రికాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు రామ్ మాట్లాడుతూ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం విజయవంతం చేసిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తాడేపల్లిగూడెంలో వైఎస్సార్ సీపీ చాలా బలంగా ఉందని తేట తెల్లమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, లా అండ్ ఆర్డర్ ని అదుపులో ఉందని, ఆయన సూచనలు, సలహాలు తీసుకుంటామన్నారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్ అమ్మకం అంటూ వస్తున్న వాదనలపై మండిపడ్డారు. అటువంటి దుశ్చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదన్నారు. వ్యక్తిగత విమర్శలకు మా దగ్గర చోటు లేదని, తాడేపల్లిగూడెం అభివృద్ధికి సహకరిస్తామన్నారు.కొట్టు సత్యనారాయణ అయినా నేను అయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేస్తాం తప్ప వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని,తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు తూచా తప్పకుండా పాటించడమే మా పని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్త కన్వీనర్ గానే భావించాలన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు డిజిటల్ కార్డులు, ఇన్సూరెన్సులు అందించే విధంగా జగన్మోహన్ రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ శేషలత, జడ్పిటిసి ఉప్పులూరి వరలక్ష్మి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గుండుమొగుల బలుసులు,మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, మాకరాజు సతీష్, రాజా త్రినాధ్,బండి నర్సి,కాకర్ల శ్రీనివాస్,పట్నాల గణపతి,బూడి దుర్గప్రసాద్, తానేటి అజయ్, చిన్నం సురేష్, వింజమూరి శ్రీనివాస్, గోకా వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# 1న విజయవాడలో జరిగే విద్యా పరిరక్షణ ధర్నా విజయవంతం చేయాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎ.పి.విద్యా పరిరక్షణ కమిటీ (ఎ.పి. సెక్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటో తేదీన విజయవాడలోని అలంకార్ థియేటర్ సమీపంలో గల ధర్నా చౌక్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్– 1938 భీమడోలు శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కె. రఘురామరాజు,పి.నాగరాజు కోరారు.ఈ మేరకు కరపత్రాలను భోజన విరామ సమయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం 2020 ను రాష్ట్రంలో అమలు చేయరాదని ,విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు బదిలీ చేయాలని కోరారు. 117 జీవోలను పూర్తిగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా కార్యక్రమాలకి భీమడోలు మండలం నుంచి ఉపాధ్యాయులు, విద్యా అనుబంధ విభాగాలకు చెందిన వారు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జనసేన కార్యాలయంలో ప్రజా దర్బార్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ విప్, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు హాజరై తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు.అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అనేక సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు.తక్షణ పరిష్కారం సాధ్యం కాని సమస్యలపై సంబంధిత పై అధికారులకు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించేలా స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలి



**పాలకోడేరు, మేజర్ న్యూస్,** సర్వమత సమానత్వాన్ని ప్రబోధించినందుకే మత తత్వ వాదులు జాతిపిత మహాత్మా గాంధీని పొట్టన పెట్టుకున్నారని శృంగవృక్షం ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు గ్రంధి రాజా ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శృంగవృక్షం లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఉపాధ్యక్షుడు కూర్మాల పూర్ణారావు మాట్లాడుతూ గాంధీ లేకుండా స్వాతంత్ర్యోద్యమాన్ని,అంబేద్కర్ లేకుండా భారత రాజ్యాంగాన్ని,నెహ్రూ లేకుండా ఆధునిక భారతాన్ని ఊహించలేమన్నారు.ఇటీవల మహాత్ముడిని తక్కువ చేస్తూ వస్తున్న పెడ ధోరణులను,గాంధీ వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నాలను పౌరసమాజం గుర్తించిప్రజలను వాస్తవికత వైపు నడిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోము రామకృష్ణ,కోశాధికారి అత్యం వాసు, కూర్మాల కాశీ, గునుపూడి చంద్ర గుప్తా, పసుమర్తి మాణిక్యాలరావు,సోము దినేష్ గుప్తా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తేదీ నాటికి అప్పడా రిజిస్ట్రేషన్లు నూరు శాతం పూర్తి చేయాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం అప్పడా రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణాల ప్రగతి, ఇపిటీఎస్ ఫైల్స్ అప్లోడింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మత్స్య శాఖ అధికారులు,ఎఫ్‌డిఓలు,ఎండి వోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,31,436 ఎకరాలలో ఆక్వా సాగు జరుగుతుందని, ఇప్పటివరకు 66,340ఎకరాలు అప్పడాలో రిజిస్ట్రేషన్ జరిగిందని, 39,413 ఎకరాలు అప్పడలో రిజిస్టర్ కావలసి ఉందన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నాటికి నూరు శాతం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయించాలని మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అప్పడా రిజిస్ట్రేషన్ ద్వారా కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకమైన స్లైడ్స్ తయారు చేయడం జరిగిందని, వాటి ద్వారా అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అప్పడా రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల ఉత్పత్తులకు మాత్రమే విదేశాలు అనుమతించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిన్న, పెద్ద రైతులందరికీ విద్యుత్ రాయితీ లభిస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే నష్టపరిహారం లభిస్తుంది అన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా లభించే ప్రయోజనాలపై తయారుచేసిన స్లైడ్స్ ను అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతిరోజు 2 వేల ఎకరాలకు పైబడి రిజిస్ట్రేషన్ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు జిల్లాలో రానున్న ఉగాది నాటికి 9,135 గృహాలు లబ్ధిదా రులకు అందించాల్సి ఉందని,యుద్ధ ప్రాతిపదికన గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్,సహాయ సంచాలకులు ఎల్ఎల్ రాజు,ఎంపీడీ వోలు,ఎఫ్డిఓలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఆర్‌టిసి అంటే నమ్మకం - భరోసా





### – ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి : ఎస్‌పి ప్రతాప్ కిషోర్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ గ్యారేజీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణం సురక్షితం,సుఖ ప్రదము అని వెల్లడించారు. ఆర్టీసీ డ్రైవర్ల సేవలను కొనియాడుతూ, రోడ్డు భద్రతపై పలు కీలక సూచనలు చేశారు. ప్రజల నమ్మకం ఆర్టీసీ ఆర్టీసీ డ్రైవర్లు అంటేనే ప్రజల్లో ఒక ప్రత్యేకమైన నమ్మకం,భరోసా ఉంది. ఎంత ఆలస్యమైనా సురక్షితంగా గమ్యం చేరుస్తారనే నమ్మకంతోనే ప్రజలు ఆర్టీసీ ప్రయాణాన్ని ఎంచుకుంటారు. నేడు ప్రైవేటు బస్సులకు ధీటుగా ఆర్టీసీలో అన్ని సౌకర్యాలు లభ్యమవుతున్నాయి. ఆర్టీసీ డ్రైవర్లు అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన వారు కావడం వల్లే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఎస్‌పి అభినందించారు. డ్రైవర్లు తమ విధులకు కనీసం అరగంట ముందుగా హాజరవ్వడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. డ్రైవర్లు ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగలరు అన్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, ప్రమాద రహితంగా వాహనాలను నడిపిన పలువురు ఆర్టీసీ డ్రైవర్ల ను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్.కె షబ్నం,డిపో మేనేజర్ వాణి, డి.టి. సి శేఖర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జగదీష్ ,సురేష్ రవాణా శాఖ అధికారులు,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు స్వీకరణ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవటానికి ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని,ఇప్పటి వరకూ ఇతర ఏదైనా చట్టం కింద లైసెన్సు తీసుకున్నా, జువెనైల్ జేస్టిస్ (బాలల ఆదరణ,సంరక్షణ,) చట్టం 2015లోని సెక్షన్ 41 కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా పర్యవేక్షణాధికారి టి.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. సవరించిన చట్టాలు, నిబంధనల మేరకు ఆదరణ, సంరక్షణ అవసరమైన బాలలు కోసం పూర్తిగా కానీ, లేదా పాక్షికంగా కానీ నడుపబడుతున్న బాలల సంరక్షణ కేంద్రాలు జువెనైల్ జస్టిస్ చట్టం 2015లోని సెక్షన్ 41కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం ఈ నెల 23న అధికారిక ప్రకటన జారీ చేసిందన్నారు. దరఖాస్తు సహా సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి ఫిబ్రవరి 13 తేదీ లోగా జిల్లా ప్రొబిషన్ ఆఫీసర్, ప్రభుత్వ బాలుర వసతి గృహం పరిసరాలు,గాలిగోపురం దగ్గర, శనివారపు పేట, ఏలూరు లోని కార్యాలయానికి స్వయంగా సమర్పించాలన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రహదారులకు ప్రాధాన్యత

### – డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు



**ఉండి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రహదారులకు ప్రాధాన్యతనిచ్చి ప్రజలకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు శుక్రవారం ఉండి మండలం వాండ్రం గ్రామంలోని ఏఆర్ ఫిష్ ప్రొడక్ట్స్ వద్ద నుండి కోపల్లె వంతెన వరకు 2 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో పునర్నిర్మించే సుమారు నాలుగు కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నిర్మాణ పనులను రఘురామ కృష్ణంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని గాలికి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని వారి సూచనల మేరకు గ్రామాల్లోని రహదారులను పూర్తిగా ప్రక్షాళన చేసి అవసరం మేర పునర్నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటికే గ్రామ సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ దాతలను సమీకరించి గ్రామంలో అవసరమైన హెల్త్ క్లినిక్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు మరొక దాత ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో గ్రామంలోని రైతు సేవా కేంద్రం భవనాన్ని ఉగాది నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ, మాజీ సర్పంచ్ రెడ్డిపల్లి సత్యనారాయణ, ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు, టిడిపి సీనియర్ నాయకులు కందుల బలరాం, పలువురు కూటమి నాయకులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# అక్షరాస్యత పెరుగుదలకు చర్యలు తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం



**ఏలూరు,మేజర్ న్యూస్:** అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో అక్షరాస్యత పెరుగుదలకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శుక్రవారం సాయంత్రం అక్షర ఆంధ్ర, యూనిఫైడ్ ఫామిలీ సర్వే, పీ4, తదితర కార్యక్రమాలపై సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భముగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని 97 వేల 200 మందికి అక్షరాస్యత, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత అందించడం లక్ష్యంగా నిర్ణయించామని, ఇందుకు సంబంధించి అభ్యాసకులు వివరాలు యాప్ లో సంబంధిత సచివాలయ సిబ్బంది శనివారం నాటికి నమోదు చేయాలన్నారు. గ్రామ వార్డ్ సచివాలయ సిబ్బంది,డిఆర్డిఏ ,డ్వామా సిబ్బంది అక్షర ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. యూనిఫైడ్ ఫామిలీ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. పీ4 కార్యక్రమం జిల్లాలోగుర్తించిన బంగారు కుటుంబాలు, మార్గద ర్శులు వివరాలను పీ4 యాప్‌లో నమోదు చేయాలనీ, బంగారు కుటుంబాలకు అవసరమైన చేయూత వివరాలు మార్గదర్శులుతో అనుసంధానంనకు చర్యలు తీసుకుని, వివరాలను యాప్లో నమోదు చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఎంపిడిఓలు, నగరపాలక సంస్థ, పురపాలక సంఘాల కమిషనర్లు, పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే వైసిపి నేతల వ్యక్తిగత విమర్శలు

### – టిడిపి నేతల ధ్వజం



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** రాజకీయంగా ఎదుర్కోలేకనే వైసీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ముదినేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి అన్నారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పై వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పెదపాలపర్రులో టిడిపి నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి,జనసేన నాయకులు ఏఎన్ బాబు,కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే నాగేశ్వరావు చేస్తున్న ఆరోపణలు నిరాధారణమన్నారు. డాక్టర్ కామినేని శ్రీనివాసపై ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఏది మాట్లాడిన ఆధారాలతో రావాలన్నారు. మీ రాజకీయ ఎత్తుగడలు ప్రజలు నమ్మరన్నారు. ఇకనైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ,జనసేన మండల పార్టీ అధ్యక్షులు సత్యవోలు నాగలక్ష్మి ,వీరంకి వెంకయ్య ,సర్పంచులు పరసా విశ్వేశ్వరరావు , గంటా రాకేష్ , బొంగు రవికుమార్ ,దావు నాగరాజు,మోటేపల్లి హనుమన్ ప్రసాద్ , మేడిశెట్టి కొండ , కత్తి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణకు 'స్వచ్ఛ రథం'



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం 'స్వచ్ఛ రథం' వాహనాన్ని సమకూర్చినట్లు ఎంపీడీఓ మనోజ్ శుక్రవారం తెలిపారు. ఇకపై గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తామని వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శులు గిరిధర్, గౌతమి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ వంటి పొడి వ్యర్థాలను ఒక బుట్టలో, వంటగది వ్యర్థాల వంటి తడి చెత్తను మరో బుట్టలో ఉంచి వాహనానికి అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉంగుటూరు ఎంపీడీవో జీయర్ మనోజ్ మాట్లాడుతూ మండలానికి వచ్చిన స్వచ్ఛ రథంపై అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.